విశాలాంధ్ర కృష్ణా జిల్లా

పెడన మున్సిపల్ చైర్మన్ రాజీనామా

విశాలాంధ్ర-పెడన: పెడన పురపాలక సంఘ చైర్‌పర్సన్ బళ్ళ జ్ఞాన లింగజ్యోత్స్న రాణి వ్యక్తిగత కారణాల చేత తన చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారని మున్సిపల్ కమిషనర్ బి.మహేంద్ర తెలిపారు. ఈ మేరకు చైర్‌పర్సన్ జ్యోత్స్నరాణి శనివారం లిఖితపూర్వకంగా తమ రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ 1965 సెక్షన్ 55 ప్రకారం చైర్మన్ రాజీనామా కౌన్సిల్ ఆమోదం పొందాల్సి ఉండటం చేత సోమవారం 11 గంటలకు అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశామని ఒక ప్రకటనలో తెలిపారు.

సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సాధన పునాదిరాయి

విశాలాంధ్ర-మచిలీపట్నం: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఆదివారం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ తోట బాలాజీ మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ,అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొర్రా విఠల్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ తోట బాలాజీమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా, నడక వంటి ప్రాథమిక సూత్రాన్ని పాటించాలని అన్నారు. యోగా కు అత్యంత ప్రాధాన్యతలి ఉందని, అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని ఆయన తెలియజేశారు. యోగా సాధకులు అందరూ కరోనా వంటి క్లిష్ట సమయాల్లో సంపూర్ణ ఆరోగ్యం గా ఉన్నారు అని తెలియజేశారు. యోగా వలన శరీర సౌష్టవం మానసిక ఆరోగ్యం ఉంటుందని అన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తెల్లవారుజామున జరిగే యోగా ప్రక్రియ వలన మానసిక ప్రశాంతతకు, సరైన జీవన విధానానికి బాటవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన నాలుగు యోగా కేంద్రాలు చక్కగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొర్రా విఠల్ మాట్లాడుతూ నేటి తల్లిదండ్రులు పిల్లలను ఏసీ గదులకు పరిమితం చేయటం వలన చిన్న వయసులోనే గుండె పోట్లులి రావడం జరుగుతుందని అన్నారు. నగరంలో పలు వీధుల్లో యోగ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు కృష్ణ,మద్దాల చింతయ్య, రామిశెట్టి దుర్గాప్రసాద్ ,ముదిగొండ శాస్త్రి,తమ్మన సూర్య నారాయణ పలువురు యోగ సాధకులు పాల్గొన్నారు.

తాతారావు కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం పెదసనగల్లు శివారు సితువానిగూడెంలో శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన పెదపూడి తాతారావు(42) కుటుంబానికి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్రరూ.5 వేలు, జన్మభూమి సేవాసమితి అధ్యక్షురాలు నన్నపనేని స్వర్ణలత రూ.1000 కలిపి 6 వేలు సాయంగా పంపిణీ చేశారు. ఈ సాయాన్ని నన్నపనేనివీరేంద్ర యువసేన, జన్మభూమి సేవాసమితి సభ్యులు మృతుని తండ్రి ఉమామహేశ్వరరావు (చిన్న)కు ఆదివారం అందజేశారు. చనిపోయిన తాతారావు కూచిపూడి లోని విజయలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్ లో మిషన్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. చనిపోయిన తాతారావు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మజ్జిగ, మంచినీరు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : బస్టాండ్‌లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కొనసాగుతున్న మజ్జిగ మంచినీరు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కూచిపూడి గ్రామ మాజీ సర్పంచ్ చీకటిమర్ల అంజనాదేవి జ్ఞాపకార్థం ఆమె భర్త చీకటి మర్ల శివరామ ప్రసాద్ ఆధ్వర్యంలో కూలింగ్ మినరల్ వాటర్, చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రయాణికులకు, బాటసారులకు నిర్వహించారు. ప్రయాణికులకు బస్టాండ్ లో వేసవి దాహార్తి తీర్చడానికి మానవతా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను, దాతల సహకారాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు పలువురు పాల్గొన్నారు

తల్లిదండ్రులను ఆప్యాయంగా చూసిన రోజే ఫాదర్స్ డే

విశాలాంధ్ర పెదపారుపూడి : ఒక కుటుంబానికి పెద్ద దిక్కు తండ్రి యుక్తవయసులో ఎవరో తెలియని ఒక మహిళను వివాహం చేసుకొని బిడ్డలకు జన్మనిచ్చిన తల్లి, తండ్రి కి బిడ్డలు పుట్టినప్పటి నుండి 5 సంవత్సరముల లోపు ఎంతో ప్రేమ, అనురాగం, ఆప్యాయతతో చూసుకుంటారు. తమ బిడ్డలను తల్లిదండ్రులు ప్రాణముతో సమానంగా పెంచుకుంటారు. ఐదు సంవత్సరములు దాటిన తర్వాత విద్య, ఉద్యోగం, బ్రతుకుతెరువు, మరియు భాగస్వామ్యం కొరకు ఆరాటం పోరాటం చేసిన తండ్రిని బిడ్డలు వివాహం జరిగిన పిమ్మట బిడ్డలుగా ఉన్న వ్యక్తులు అనేక కారణాల వలన తల్లిదండ్రులను బిడ్డలు గౌరవించకపోవడం సమాజంలో అనేకం జరుగుతున్నాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను గౌరవించకపోవడం అనేక కారణాలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నవయసులో ఎంత ఆప్యాయంగా పెంచి పోషించారో, గౌరవం ఆ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని వృద్ధాప్యంలో ఉన్న కొంతమంది అనుభవం గల వ్యక్తులు సూచించారు.

ఉప్పాలకు సీఎం జగన్ నివాళులు

విశాలాంధ్ర-పెడన : దివంగత నేత డిసిఎంఎస్ మాజీ చైర్మన్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మామ ఉప్పాల రాంప్రసాద్(60) నివాసంలో ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు రాంప్రసాద్ సతీమణి, తనయుడు రాము వారి సతీమణి జెడ్పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాంప్రసాద్ కుమార్తెలు అనురాధ, అనిత తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో తాడేపల్లి బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర శాసనమండలి సభాపతి మోషేన్ రాజు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్సీ-ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలసీల రఘురాం, శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య నాని, కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని, దూలం నాగేశ్వరరావు, వల్లభనేని వంశీ మోహన్, సింహాద్రి రమేష్ బాబు, రక్షణ నిధి, డి ఐ జి అశోక్ కుమార్ ,జిల్లా ఎస్పీ పి జాషువా, ఆర్టీసీ జోనల్ చైర్పర్సన్ తాతినేని పద్మావతి, మచిలీపట్నం నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు కవిత, సూరిబాబు, వివిధ మండలాల ఎంపీపీలు జడ్పీటీసీలు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టోఫెల్‌లో పమిడిముక్కలకి ప్రథమ స్థానం

విశాలాంధ్ర-పమిడిముక్కల : రాష్ట్రంలో పొగాకు రహిత పాఠశాల(టోఫెల్) లలో కృష్ణా జిల్లా అగ్రగామిగా నిలిచి దానిలో భాగంగా పమిడిముక్కల మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంఈఓ బి.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలు పొగాకు రహిత పాఠశాలు (టోఫెల్) అడిగిన వెంటనే తగిన సమాచారం ఇచ్చారని, దీంతో ఈ అవార్డును అందుకున్నామని తెలిపారు. ప్రథమ-పమిడిముక్కల(గోల్డ్ మెడల్) ద్వితీయ -ఉంగుటూరు మండలం (వెండి పతకం) తృతీయ స్థానంలో-చల్లపల్లి మండలం(రజిత పతకం)లు మంత్రి జోగి రమేష్, కలెక్టర్ రాజబాబు జేసీ అపరాజిత సింగ్ డి.ఇ.ఓ.తహెరా సుల్తానా డివైఇఓ యు.వి.సుబ్బారావులచే బంగారు పతకం, ధృవీకరణ పత్రం అందచేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓకి మండలంలోని హెచ్ఎంలు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

వైసీపీ తొత్తుగా కమిషనర్ : టీడీపీ

విశాలాంధ్ర -మచిలీపట్నం : వైసీపీ వివాదాస్పద ఫ్లెక్సీలను మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారులు తొలగించినందుకు నిరసనగా స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో వైసీపీ వివాదస్పద ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ వివాదస్పద ఫ్లెక్సీ ఎదుట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్పోరేటర్లు, చిత్తజల్లు నాగ రాము (రాళ్ల కొట్టు రాము), దింటకుర్తి సుధాకర్ లు పాత్రికేయుల తో మాట్లాడుతూ. వైసీపీ నేత పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేరుతో మచిలీపట్నం నగరంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని జిల్లా కలెక్టర్ కి ఈనెల 2వ తేదీన వినతి పత్రం సమర్పించడం జరిగిందని, అయితే ఆ వినతి పత్రానికి మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ ది.8-6-23 వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన అర్జీని పరిశీలించడమైనదని, ప్రతిరోజు పట్టణ ప్రణాళిక విభాగపు సిబ్బంది యొక్క ప్రత్యేక పర్యవేక్షణలో ప్రతి వార్డు నందు ఏర్పాటుచేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించుట జరుగుతున్నదని తెలిపినారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్డు లక్ష్మీ టాకీస్ సెంటర్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ, పోలీసులు ప్రతినిత్యం వెళ్లే రోడ్డులో వివాదాస్పదమైన వైసీపీ ఫ్లెక్సీ చాలాకాలంగా ఉంటున్న మచిలీపట్నం నగరపాలక సంస్థ వారు తొలగించకుండా ప్రతి వార్డు నందు ప్రతిరోజు బ్యానర్లు మరియు ఫ్లెక్సీలు తొలగిస్తున్నామని అబద్ధపు సంగతులతో మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సమాధానం ఇవ్వడం చూస్తే, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ ఎమ్మెల్యే పేర్ని నాని కుటుంబానికి తొత్తుల వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను కూడా మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.శాంతిభద్రతల దృష్ట్యా వైసీపీ వివాదాస్పద ఫ్లెక్సీలను అధికారులు వెంటనే నగరంలో తొలగించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వివాదాస్పద ఫ్లెక్సీలను తొలగిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్ష, కార్యదర్శులు, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, పి.వి. ఫణి కుమార్, గోకుల్ శివ, టంకాల రమణ, వాకమల్లు శ్రీను, చలమల శెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గం కోసూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం కార్యక్రమమును కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి ఇన్చార్జి కార్యదర్శి టీ తాతయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దగాని సంగీతరావు జిల్లా నాయకులు మెరుగు విజయకుమార్, కుంపటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ దున్నేవాడికి భూమి చెందాలని 1920 నుండి నేటి వరకు భారతదేశ వ్యాప్తంగా కొన్ని లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచటం జరిగిందన్నారు. ఈ పోరాట సంగ్రామంలో తెలంగాణలో 3000 మంది కృష్ణాజిల్లా దివి తాలుకలో 50 మంది వీరులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా చేసి చల్లపల్లి జమిందార్‌కి చెందిన వేల ఎకరాల భూమిని పంచారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో 50 మంది ప్రాణత్యాగంతో అమరులైయ్యారని కొనియాడారు. పోరాటాల చరిత్ర కలిగిన వ్యవసాయ కార్మిక సంఘం జులైలో జరిగే కృష్ణాజిల్లా మహాసభలను జయప్రదం చేయాలనికోరుతూ అన్ని నియోజకవర్గాల్లోనూ వ్యవసాయ కార్మిక సంఘాల కమిటీల నాయకత్వంలో సభ్యత్వ చేర్పింపు కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కోసూరు కార్యదర్శి భోగరాజు నరసింహరాజు పి మోహనాశిరాజు బల్ల సుబ్బారావు బల్ల రంగారావు కృష్ణంరాజు డి బుజ్జి కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి కన్వీనర్ కె.వి అప్పారావు డి.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

మంగాయమ్మకు సంతాపం:

శనివారం విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ లో చనిపోయిన దేవా మంగాయమ్మకి కృష్ణాజిల్లా సీపీఐ సమితి తరపున ఇన్చార్జి కార్యదర్శి టీ తాతయ్య సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్,జిల్లా నాయకులు మెరుగు విజయకుమార్ తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

చినముత్తేవిలో అగ్ని బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని చినముత్తేవి దళితవాడలో ఇటీవల అగ్నిప్రమాదానికి లోనైన రెండు కుటుంబాలకు పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ తరపున ఆయన తల్లి కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బాపులపాడు మండల మాజీ జడ్పిటిసి కైలేజ్ఞానమణి శనివారం రాత్రిఆర్థిక సహకారం అందించి బాధితులకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. ఆ దళిత వాడలో గారపాటి పండు బాబు, గారపాటి వెంకటస్వామి గృహాలు విద్యుత్ షార్ట్ సర్క్యూటు మూలంగా అగ్ని ప్రమాదంకు పాలైనాయి. ఆ రెండు కుటుంబాలకు చెరొక పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించి గవర్నమెంట్ తరఫున పక్కా ఇండ్ల మంజూరుకు తమ వంతు కృషి సలుపుతామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీటీసీ గారపాటి భాగ్యలక్ష్మి, పార్టీ నాయకుడు సుంకర నరేష్, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు , వీఆర్వో రహమున్నిసా గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడివాడ : రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం మృతి చెందినట్లు రైలే హెడ్ కానిస్టేబులు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి గుడివాడ రైల్వే స్టేషన్ సమీపలో ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ ట్రైన్ ఢీకొని మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు గుడివాడ రైల్వేస్టేషన్‌లో సమాచరం అందించాలని కోరారు.

కాళీ నోరు అదుపులో పెట్టుకోకపోతే బుద్ధి చెప్తాం : టీడీపీ

విశాలాంధ్ర-గుడివాడ : వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ నోరు అదుపులో పెట్టుకోకపోతే నీ బతుకును నెహ్రూచౌక్‌లో గుడ్డలు ఉడదీసీ ఊరేగిస్తామని టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, విభిన్న ప్రతిభవంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు, సీనియర్ నాయకుడు పంద్రాజు సాంబశివరావు, నెరుసు కాశీ, మెరుగుమాల బ్రహ్మయ్య, విజయ్‌లు హెచ్చరించారు. ఆదివారం వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుపై అనుచిత వాఖ్యలకు టిడిపి నాయకులు ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రోకరు పనులు చేసుకుంటు పేకాట, గంజాయి, కబ్జాలు చేసుకునే నీవు దళితులను అడ్డుపెట్టుకుని కోట్లకు పడగలేతవన్నారు. నీవు పందితో సమానం అన్నారు. కొడాలి నాని మేప్పు కోసం రావిని విమర్శిస్తే నీకు పాత గతే పడుతందన్నారు. 2024లో రావి వెంకటేశ్వరరావు చేతిలో కొడాలి ఓటమి తప్పదని, అపుడు నీలాంటి ఎగింలి మెతుకులు కూడ దొరకవాని గుర్తుపెట్టుకోవలని, నీకు దమ్ముంటే మాతో పెట్టుకోవలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో వసంతవాడ దుర్గారావు, మద్దాల ఇసాక్, కంచర్ల సుధాకార్, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

అమరనాథ్‌ను హత్యచేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : అక్కను వేధిస్తుంటే అడ్డుకున్నాడని చెరుకుపల్లి మండలం ఉప్పాల వారిపాలెం బాలుడు ఉప్పాల అమర్నాథ్ ను దారుణంగా హత్యచేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం సాయత్రం చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి అమర్నాథ్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్ కుమార్, కొడాలి మురళి, టీడీపీ అనుబంధ సంఘాల రాష్ట్ర నేతలు మోర్ల ప్రసాద్, జల్లూరి ప్రసాద్, రావి చిట్టి, చంద్ర వెంకటేశ్వరరావు, వార్డుసభ్యులు బళ్ల వాసు, షేక్ సిలార్, పార్టీనేతలు తాతా ప్రదీప్, గోవాడ చంటి, వేముల హరికృష్ణ, అనగాని నాగేశ్వరరావు, బెల్లంకొండ అర్జునరావు, గుడివాక పుండరీకాక్షుడు, పైడిపాముల రాజేంద్ర, డొక్కు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ కార్యకర్తకు టీడీపీ అండగా ఉంటుంది : గౌతు శిరిష

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగు మహిళాలపై వైకాపా ప్రభుత్వం కక్ష సాందిపులు చేస్తుందని. ధైర్యంతో నిరసన తెలిపిన తెలుగు దేశం మహిళ నాయకురాలు అసిలేటి నిర్మల, సిరిపురపు తులసిరాణిలకు రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు గౌతు శిరిష ధైర్యం తెలిపారు. ఆదివారం టిడిపి తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి అరెస్టు అయిన నిర్మల తులసిరాణిలను పరామర్శించారు. తోలత స్థానిక 17వ వార్డులోని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. నిరసన తెలిపిన కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్‌పై విడుదలైన టిడిపి మహిళా నేతలకు మనోధైర్యం చెప్పి, పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి మైక్ & డీజే సెట్ వితరణ

విశాలాంధ్ర-పెద పారుపూడి : మండలం లోని మహేశ్వపురం గ్రామంలో సి బి సి ఎం సి దేవాలయా నికి ఆ గ్రామ ప్రముఖులు తిప్పర్నపల్లి సుధీర్, శ్రీధర్ లు దేవాలయం మీద మైక్ సెట్ ను గతంలో తమ సొంత నిధులతో వితరణంగా అందించి ఉన్నారు. ఆ మైక్ సెట్ గుడి మీద, గుడిలో జరిగే కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. ఆ గ్రామంలో గృహ కూడికలకు కూడా మరొక అన్ని హంగులతో కూడిన డీజే చెట్ ను ఆదివారం పై వ్యక్తులు వారి సొంత నిధులతో వెచ్చించి వితరణగా అందించినట్లు వాటి విలువ సుమారు రూ30 వేలు ఉంటుందని ఆ సంఘ కాపరి రెవరెండ్ తిరివీధి కరుణశ్రీ పీటర్ ఆదివారం తెలిపారు.

అవినీతిని ప్రశ్నిస్తే జైల్లో పెడతారా

విశాలాంధ్ర-ఘంటసాల: పౌర హక్కుల కోసం అవినీతిని ప్రశ్నిస్తే, దేశద్రోహం కేసులు పెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పౌర హక్కుల నేతలను, ఉద్యమకారులను, మేధావులను అరెస్టు చేయించడం పరిపాటి అయిందని ఏపీ పౌర హక్కుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు జక్క కేశవరావు ప్రశ్నించారు. భారతదేశ పీడిత ప్రజల కోసం, భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడే వారిని దేశద్రోహం కేసులు "ఉపా" చట్టం క్రింద కఠినంగా శిక్షిస్తున్నారని పాలకుల అవినీతిని ప్రశ్నిస్తే పాలకుల మనుగడ కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడివారిని అరెస్టు చేయించడం దుర్మార్గమని అన్నారు. గతంలో మునుగోలు జిల్లా "తాడవై" పోలీస్ స్టేషన్లో చట్ట వ్యతిరేక, భారత శిక్షణాస్మృతిలోని 10 వ సెక్షన్ క్రింద ఉద్యమకారుడు హరిగోపాల్ తో పాటు 150 మంది పౌరహక్కుల నేతలను అరెస్టు చేయించడం జరిగిందని ఇది దుర్మార్గం అన్నారు.

8న ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆదివాసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కరికారానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ చేపట్టడానికి జూలై 8న విజయవాడలో ఎస్టీ ఉద్యోగుల సమేళనాన్ని నిర్వహిస్తున్నామని అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. అదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సమ్మేళన కరపత్రాన్ని ఉద్యోగులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సంఘ నాయకులు కలిసినప్పుడు సరైన హామీలు లభించడం లేదన్నారు. కొంతమంది ఉన్నత స్థాయి అధికారులు కనీసం ఉద్యోగ సంఘ నాయకులకు అపాయింట్మెంట్లు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇటువంటి అనేక సమస్యలపై ఆ రోజు చర్చించి భవిష్యత్తు కార్యచరణ చేడతామన్నారు.ఏపి రాష్ట్ర అధ్యక్షులు కొమరగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్టీ మహిళ ఉద్యోగులపై వివిధ రూపాల్లో జరుగుతున్న దాడులు-అన్యాయాలపై సంబంధిత డిపార్ట్మెంటుల్లో అధికారులు న్యాయపరంగా స్పందించాలన్నారు. పదోన్నతులు కల్పించే అధికారులు కార్యాలయాల్లో సీనియార్టీ లిస్టులు,డి.పి.సి ద్వారా ఆమోదం పొందిన ప్యానెల్ ఇయర్ లిస్టులను ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు వెరిఫై చేసుకోవడానికి అనుమతించాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కూరాడి శివ బాల నాగరాజు కోరారు. పదోన్నతులు కల్పించే ముందు డిపార్ట్మెంట్లో నిర్వహించే సమావేశాలకు ఎస్టీ ఉద్యోగుల -సంఘం నాయకులను ఆహ్వానించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పాలపర్తి బాలాజీ,దేవరకొండ సురేష్,నల్లగొండ రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఐఓసీ ఆధ్వర్యంలో మడ్డి ఐలాండ్ రన్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: ట్రై మాట్రిక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐ ఓ సి) స్పాన్సర్ గా నగరంలోని యనమలకుదురు లో "మడ్డి ఐలాండ్ రన్" ఆదివారం నిర్వహించినట్లు డాక్టర్ రుషిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈస్ట్రన్ ట్రయల్ సిరీస్ లో" భాగంగా జరిగిన ఈ ట్రయల్ రన్ ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్పాన్సర్ చేసిందన్నారు. ఈ రన్ యనమలకుదురు లో ప్రారంభమై పది కిలోమీటర్ల మేర కోనసాగిందన్నారు. ఈ రన్ లో 170 మంది పాల్గొన్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): నగరంలోని దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించినట్లు దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్ పి.సురేష్కుమార్ తెలిపారు. ఈ వైద్యశిభిరంలో 179 మందికి బిపి, షుగర్, బ్లడ్ గ్రూప్, ఈసీజీ , ఈ ఈ జి టెస్టు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులను ఇచ్చనట్లు తెలియజేశారు. ఈ వైద్యశిభిరాన్ని డాక్టర్ శ్రీ సత్య హర్షిత ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలియజేశారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పెనమలూరు పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (లీగల్) : పెనమలూరు పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) బీబీఏ ప్రధాన కార్యదర్శి జన్ను శ్రీధర్, ఉపాధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ ఆరోపించారు. బీబీఏ మాజీ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కొక్కిరిగడ్డ స్టాలిన్ బాబు సోదరుడు జాన్ బాబును పెనమలూరు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల బీబీఏ ప్రాంగణంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కొక్కిరిగడ్డ జానుబాబు అనే వ్యక్తిని కృష్ణాజిల్లా పెనమలూరు పోలీసులు శనివారం సాయంత్రం 6 గంటలకు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని, జాన్ బాబు సోదరుడు బీబీఏ న్యాయవాది స్టాలిన్ మా అన్నయ్యను ఎందుకు అరెస్ట్ చేశారు కారణాలు చెప్పమని పోలీసులను అడిగితే కారణాలు చెప్పకపోగా ఎక్కడ ఉంచారో కూడా చెప్పలేదని ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రొటెక్షన్ ఫ్రం పోలీస్ కమిటీ కన్వీనర్లు ఏ.ఎస్.ఎస్. రాంప్రసాద్, మల్లెమూడి సతీష్ మాట్లాడుతూ ఎవరైనా ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసే సమయంలో సుప్రీం కోర్ట్ ఇచ్చిన వివిధ తీర్పులు, మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని, అయితే పెనమలూరు పోలీసులు చట్టవ్యతిరేకంగా జాన్ బాబుని అరెస్ట్ చేసి, ఎక్కడికి తీసుకు వెళ్ళారో కూడా చెప్పలేదన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తే వెంటనే జనరల్ డైరీలో నమోదు చేయకుండా, ఎక్నాలెడ్జ్ మెంట్ కూడా ఇవ్వలేదని, పెనమలూరు పోలీసులు వారి ఇష్టానుసారంగా, చట్టవ్యతిరేకంగా వ్యవహరించడాన్ని బెజవాడ బార్ అసోసియేషన్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో బీబీఏ మీడియా కమిటీ కన్వీనర్లు నేరెళ్ల ఆంజనేయులు, వి.జయప్రకాష్, హ్యూమన్ రైట్స్ కమిటీ కో కన్వీనర్ వి.ఎస్. రాజు, ప్రొటెక్షన్ ఫ్రం పోలీస్ కమిటీ సభ్యులు సిహెచ్. ఉమా మహేశ్వర రెడ్డి, ఎస్.వి.వి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ట్రోఫీ విజేత పోలీసు కమిషనర్ టీం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : మూలపాడులోని ఏసీఏ ఇంటర్నేషనల్ గ్రౌండ్స్ లో రెండు రోజుల పాటు జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం తో ముగిసింది. ఈ టోర్నీ లో పోలీసు, రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఎస్సీ కమీషన్, డాక్టర్స్, మీడియా టీం లు పోటీ పడ్డాయి. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పోలిస్తే టీం రెవిన్యూ జట్టు పై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీసు టీం నిర్ణీత 20ఓవర్ల లో 177 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం 178 పరుగులు విజయ లక్ష్యం తో బ్యాటింగ్ కు దిగిన రెవిన్యూ జట్టు క్రీడాకారులు పోలీసు టీం బౌలింగ్ ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయారు. 120 పరుగులకే ఆలౌట్ కావడంతో.. సిపి టీం ట్రోఫి విజేత గా నిలిచింది. పోలీసు టీంలో సిపి కాంతిరాణా తాతా 28 పరుగులు చేయడమే కాక, నాలుగు వికెట్లు కూడా తీశారు. రెవిన్యూ టీంలో నాగభూషణం ఆల్ రౌండర్ ప్రదర్శన తో ఆకట్టుకున్నారు. సిపి కాంతిరాణా తాతా మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో టోర్నీ నిర్వహించారని అభినందించారు. వివిధ శాఖల్లో బిజీ గా ఉండేవారిని ఒక చోట కు చేర్చి ఇలాంటి క్రీడలు నిర్వహించాలని సూచించారు. కోలా ప్రసాద్, దాసరి సువర్ణరాజుల వల్లే టోర్నమెంట్ మొత్తం బాగా సాగిందంటూ వారిని అభినందించారు. ఆరు టీం లు పోటీ పడగా... ఐపిఎల్ తరహాలో మ్యాచ్ లో సాగాయన్నారు. పేరుకి ఉద్యోగులే అయినా... క్రీడాకారులు తరహాలో నే బ్యాటింగ్, బౌలింగ్ చేశారని చెప్పారు. టోర్నీ నిర్వహణ కు సహకరించిన అందరికి ధన్యవాదాలు అని, బి.ఆర్. అంబేద్కర్ ట్రోఫీ సీజన్ 3 త్వరలో కడప లో నిర్వహించనున్నట్లు సువర్ణ రాజు తెలిపారు.

పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా రేపటి నుంచి రౌండ్‌టేబుల్ సమావేశాలు, సదస్సులను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజలకు పెనుభారంగా ఉన్న విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 20 నుంచి 25వ తేది వరకు 6 రోజుల పాటు జిల్లాలో మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో రౌండ్‌టేబుల్ సమావేశాలు, చర్చా వేదికలు, సదస్సులను జయప్రదం చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఇబ్రహీంపట్నంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేది విజయవాడలోని దాసరి భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించడానికి సీపీఐ ప్రజా సంఘాల శ్రేణులు గట్టిగా కృషి చేయాలని తెలిపారు. సర్దుబాటు చార్జీలు, ట్రూఆఫ్ చార్జీల పేరుతో యూనిట్‌కు 80 పైసలు చొప్పున పెంచి జనం నెత్తిన 6వేల కోట్ల రూపాయల భారం మోపారని చెప్పారు. గత సంవత్సరం 1400 కోట్ల రూపాయల భారం మోపటం జరిగిందన్నారు. నాలుగేళ్లలో 25వేల కోట్ల రూపాయలు జనం నెత్తిన రుద్దారంటే ఈ ప్రభుత్వం ప్రజలను ఎన్ని విధాలుగా ముప్పుతిప్పలకు గురి చేస్తుందో అర్థం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడిలకు తలొగ్గి స్మార్ట్ మీటర్లు బిగించడానికి చకచకా చర్యలు ప్రారంభించిందన్నారు. మన పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రం స్మార్ట్ మీటర్ల బిగింపు విధానానికి నిర్ద్వందంగా వ్యతిరేకిస్తే మన ప్రభుత్వం మాత్రం స్వాగతించి మీటర్లు బిగించే చర్యలు చేపట్టిందంటే ఇక ఏపీలో వ్యవసాయన్ని ఎడారి చేసినట్లే అన్నారు. ప్రతి ఇంటింటికి, షాపుకి, ప్రతి కనెక్షన్ కూడా స్మార్ట్ మీటర్లు పెట్టి మరో 13వేల కోట్ల రూపాయల భారం మోపుతుందన్నారు. ఈ కాంట్రాక్టలన్నీ బడా కార్పొరేట్ అదానికి అప్పజెప్పిందని తెలిపారు. ఈ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేప్పి తిరుగు బాటుతో విద్యుత్ చార్జీల పెనుభారాన్ని ప్రతిఘటించక తప్పదన్నారు. అందువల్ల సీపీఐ, మిగిలిన 10 వామపక్ష పార్టీలు ఈ పోరాటానికి సిద్ధమయ్యాయని కోటేశ్వరరావు ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో సీపీఐ ఇబ్రహీపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు జి.రాము, షేక్ అజీమ్, రాంబాబు పాల్గొన్నారు.

పండ్లరసాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : పట్ల దశాలు పంపిణీ కార్యక్రమం సామాజిక కార్యకర్త వరగంజి భాస్కర్ రావు నిర్వహించారు. కొరగంజి భ్రమరాంబ జ్ఞాపకార్థంగా రథం సెంటర్ ఫ్లై ఓవర్ కింద ఆదివారం ఉదయం మూడు వేల ఒక వంద గ్లాసులు పండ్ల రసాలను పంపిణీ చేశారు. ఎండ తీవ్రతతో దాహంతో అలమటించుచున్న ప్రయాణికులకు, పాదాచారులకు, నిరుపేదలకు, వాహనదారులకు,నూజివీడు మామిడి పళ్ళు చిన్నరసాలతో జ్యూస్ 1200 గ్లాసులు, ద్రాక్ష జ్యూస్ 400 గ్లాసులు, ఆరంజ్ జ్యూస్ 500 గ్లాసులు, రాగిఅంబలి మజ్జిగ 600 గ్లాసులు, మరియు నిమ్మకాయ సుగంధి కఠోర సబ్జాగింజల జ్యూస్ 400 గ్లాసులు, మొత్తం సుమారుగా 3100 గ్లాసులు మా కుటుంబంలో మేము తాయారు చేసి కల్తీ లేని పళ్ళ రసాలను వితరణ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమములో మరుపిళ్ళ రాజేష్ (కార్పొరేటర్), మజ్జి ఈశ్వరరావు, పోతిన వరప్రకాష్, కొరగంజి వెంకటరమణ, మజ్జి శ్రీనివాసరావు, బెవర శ్రీనివాసరావు, పిళ్ళా మధు, పొట్నూరి సునీల్, పేర్ల సాయిరాం, పెదపూడి వెంకట్రావు, దుమ్మెద వెంకటేశ్వరరావు, బైపిళ్ళ దుర్గాప్రసాద్, శీరం నాగమల్లేశ్వరరావు, కొరగంజి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

జేఈఈ-అడ్వాన్స్డ్ ఫలితాల్లో 'శారద'కు ఉత్తమ ర్యాంకులు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఆదివారం విడుదలైన జెఇఇ - అడ్వాన్స్ - 2023 ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొఘల్రాజపురంలో శారద విద్యాసంస్థలకు చెందిన సీనియర్ యమ్.పి.సి విద్యార్థులు జాతీయస్థాయిలో వివిధ కేటగిరిలలో జి. తేజస్వి (120), పి. ఆనంద్ రాజ్ (210), యమ్ . గణేష్ పవన్ గోకుల్ (1292), కె.రేవంత్ బాబు (3227), డి. లిఖిత్ కిషోర్ (3744), జి.జయ వర్ధిని (3788), హరి జోషిత (4668), మహమ్మద్ హర్షద్ ఆలీ (4451), ఎ.కీర్తి (4993), కె.సిద్ధార్థ (6222), యమ్ తేజో రామ విఘ్నేశ్వర్ (7372), బి. సందీప్ కుమార్ (8688) ర్యాంకులు సాధించారు. తమ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు జెఇఇ-అడ్వాన్స్-2022 ప్రవేశ పరీక్షలో అత్యధిక సీట్లు సాధించే ర్యాంకులు సాధించారని, ఇంత మంచి ఫలితాలను సాధించడం తమకు చాలా సంతోషంగా ఉందని, విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై రమేష్ బాబు తెలిపారు. జెఇఇ-అడ్వాన్స్ 2023 ప్రవేశ పరీక్షా ఫలితాలలో మంచి ర్యాంకులు సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తమ విద్యాసంస్థలలో చదివే ప్రతి విద్యార్థి అన్ని జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించారని, పరిమితమైన విద్యార్థులతో ఇంతమంచి రిజల్ట్స్ సాధించడం ఆనందంగా ఉందని విద్యాసంస్థల ఆనందంగా ఉందని విద్యాసంస్థల యం.డి వై. శారదాదేవి తెలిపారు.జెఇఇ-అడ్వాన్స్ 2023 ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, తమ కళాశాల విద్యార్థులు జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్ వంటి జాతీయ స్థాయిలో జరిగే ఇతర అన్ని ప్రవేశ పరీక్షలలో కూడా సీటు సాధించే ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల అడ్వైజర్ ఈ. యస్. ఆర్.కె.ప్రసాద్, జి యమ్ జి వి రావు తెలిపారు.

కొండపల్లి విద్యార్థికి 317 వ ర్యాంక్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లికి చెందిన రాగాల నిఖిల్ ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాలలో జాతీయ స్థాయిలో ఎస్టీ కేటగిరీలో 317వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తండ్రి మాజీ పంచాయతీ సభ్యులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాగా ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ నిఖిల్ తెలిపారు.

1150 మందికి వైద్య సేవలు



విశాలాంధ్ర-తిరువూరు: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తిరువూరు నాగార్జున స్కూల్ ఆవరణలో మధుమేహ రోగుల ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. 1150 మంది రోగులకు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందజేసినట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ వల్లభనేని రవీంద్ర తెలిపారు. రక్తపోటు, మూర్ఛ వ్యాధి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు వైద్యులు సత్యతేజ, లక్ష్మణరావు, కృపారాణి, నేతాజీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక సభ్యులు పాపారావు, హరికృష్ణ పర్యవేక్షించారు. గొల్లపల్లి ఫౌండేషన్, శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాల వలంటీర్లు సేవలందించారు.

తిరువూరు ఎంఈఓగా రామకృష్ణ

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు మండల విద్యాశాఖధికారి-2గా విసన్నపేట ఎంఈవో చదల రామకృష్ణ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం తిరువూరు మండల ఇన్చార్జి ఎంఈవో గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ముష్టికుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ ఎల్ సి కేశవరావు ఏ కొండూరు ఎంఈవో 2 గా నియమితులయ్యారు.

సీసీరోడ్లను పరిశీలించిన ఎంపీపీ మలక్ బషీర్

విశాలాంధ్ర-కంచికచర్ల: పెండ్యాలలో సీసీ రోడ్లను ఆదివారం నాడు ఎంపీపీ మలక్ బషీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్యాల గ్రామాని కి పలు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు చేపట్టారన్నారు. మండలంలో సమస్యలను తెలుసుకొని కార్యక్రమంలో ముందున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విస్సన్నపేట ఎంఈఓగా సుధాకర్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల విద్యాశాఖాధికారిగా గంపలగూడెం మండలానికి చెందిన సుధాకర్ నియమితులయ్యారు. గతంలో ఇక్కడ సీహెచ్.రామకృష్ణ ఎమ్యీవోగా బాధ్యతలు నిర్వర్తించి, గతంలోనే తిరువూరుకు బదిలీపై వెళ్లి, ఇన్‌చార్జిగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా గంపలగూడెం మండలం అనుముల్లంకకు చెందిన సుధాకర్‌కు పదోన్నతి కల్పించి, ఇక్కడికి పంపారు. ఇటీవలే విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టిన పజ్జూరి రమేష్‌ను రెడ్డిగూడెం ఎమ్యీవోగా పదోన్నతిపై బదిలీ చేశారు.

నేడు క్రీడాపాఠశాల నియామకాలకు ఎంపికలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కడప జిల్లాలోని ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందగోరే విద్యార్థులకు ఈనెల 19న విస్సన్నపేటలో ఎంపికలు చేపట్టనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.రమేష్ తెలిపారు. విస్సన్నపేట మండలానికి చెందిన విద్యార్థులు 4,5 తరగతుల్లో ప్రవేశం కోసం తాము చదువుతున్న విద్యాలయాల హెచ్ఎంల నుంచి ధృవీకరణ పత్రాలు పొంది, సోమవారం ఉదయం 9గంటలకు విస్సన్నపేట జడ్పీ పాఠశాలలో జరిగే ఎంపికలకు హాజరు కావాలని సూచించారు.

తిరుపతమ్మకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మ వారి ఆలయానికి ఆదివారం తెల్లవారి జామునుంచే భక్తులు వివిధ వాహనల్లో అమ్మ వారి ఆలయానికి చేరుకుని మున్నేటిలో తల స్థానాలు ఆసరించి పాలపొంగలు పొంగించు కొన్ని పిల్లాపాపలతో వారి మొక్కులు చెల్లించు కున్నారు. ఆదివారం కావడం తో భ క్తులు తో ఆలయం పోటెతింది.వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌ కార్యంకలుగకుండా ఆలయ ఈ ఓ. కె. రమేష్ నాయుడు. చై ర్మన్ ఇంజం. కేశవ రావు. పర్యవేక్షించారు. గ్రామం లోకి వేల సంఖ్యలో వాహనాలు రావడం తో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా స్థానిక ఎస్. ఐ. దుర్గా ప్రసాద్ ఆంధ్వర్యంలో బందో బస్తూ నిర్వహించశారు.

రేపు భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయద్రంచేయండి

విశాలాంధ్ర-విజయవాడ : ఈనెల 20వ తేదీన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ క్లైములు వెంటనే ఇవ్వాలని కోరుతూ జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. రాణి గారి తోట నందు ఆదివారం కార్నర్ మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణం పునరుద్ధరించి పెండింగ్ క్లైములు 32,000 రాష్ట్రంలో ఉన్నాయని వాటన్నిటిని త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పట్ల దారుణమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇది ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలికారు. జగన్ తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడం ఆయనకే అవమానించినట్లు అవుతుందని తెలిపారు. 2019 నుండి ఎవరి మాటలు విని భవన కార్మికులకు నష్టం చేయడం మంచిది కాదని తెలిపారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి నిజా నిజాలు గ్రహించాలని భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సోనా రాజు మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాడుతామని జగన్మోహన్ రెడ్డి గారికి భవన కార్మికుల అంటే ఏంటో అర్థం అయ్యేటట్లు చేస్తామని తెలిపారు. ఇప్పుడు భవన కార్మికులను ప్రభుత్వం కష్టపెడితే వచ్చే ఎన్నికల్లో భవన కార్మికులకు ప్రభుత్వాన్ని దింపే అవకాశం వస్తుందని గుర్తు చేశారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని 20వ తేదీన ధర్నా చౌక్ లో జరుగు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వెంకటేష్, రాము, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు యోగా దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : జూన్ మూడవ వారంలో కూడా ఋతుపవనాల ఆగమనం, అలికిడి ఏ మాత్రం లేకపోయినా, వేసవి వేడి త్రీవత ఏ మాత్రం త్రగ్గక పోవటంతో, అవార ఆదివారం ప్రకృతి శిబిరం వందలాది చిన్నారులు, వారి తండ్రులు, తాతల సమూహంతో కళకళలాడింది. ఈనాటి పితృదినోత్సవానికి 3 దినాల్లో జరుపుకోనున్న ప్రపంచ యోగాదినోత్సవాన్ని జోడించి అవార నిర్వహించిన ఈ ప్రకృతిలో యోగా-పరుగు-ఈత - మనోవికాస శిక్షణ కార్యక్రమంలో విజయవాడ, తెనాలి, తాడేపల్లి - మంగళగిరి, అమరావతి, గుంటూరు నగర ప్రాంతాల నుండి పలువురు పౌరులు తమ సంతానంతో, తాతలు మనవలు, మనవరాళ్ళతో పాల్గొన్నారు. కృష్ణానదీ దక్షిణతీరాన వారధి క్రింద జరిగిన ఈ ఈత శిక్షణ - ప్రాణరక్షణ పిల్లల శిబిరంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాంకేతిక శాస్త్రవేత్త, రచయిత డాక్టర్ రామారావు కన్నెగంటి మాట్లాడుతూ తమ అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలిచ్చేముందు చూసే 4 నైపుణ్యాలు- అర్హతలలో మూడింటికి ఈ ప్రకృతి ప్రాంగణ శిబిరంలో చిన్న ప్రాయంలోనే అవార బీజం వేసిందన్నారు. మరో అతిథి సమగ్ర మానసిక శాస్త్రవేత్త డాక్టర్ ఖలీల్ అహ్మద్, సామాజిక స్పృహ, సమిష్టి సహకారం మొదలగునవి చిరుప్రాయంలోనే పెంపొందించే కృషి ఈ శిబిరంలో జరుగుతున్నందుకు సంతోషం వెలిబుచ్చారు. వేకువనే 05:30కి 2కిమీ ఇసుకతిన్నెల పరుగుతో మొదలయిన కార్యక్రమం సూర్యోదయం యోగాసనాలతో, పిల్లల ఆటపాటలతో, మాతృ భాషా గీతాలాపనలతో, ఈత సలాపాలతో నదీ ప్రాంగణంలో కాలం కొనసాగింది. మహిళా - చిన్నారుల ఈత శిక్షకురాలు శకుంతలాదేవి, రాజకమల్ పర్యవేక్షణలో అవార ఈతశిక్షణ - ప్రాణరక్షణ అకాడమీలో శిక్షితులైన పిల్లలు నదీ నిడివి ఉత్సాహంగా ఈదారు. ప్రకృతి వనప్రేమికులు సౌజన్య, లైఫ్ గార్డ్ పంకజ్ కుమార్ ఏర్పాట్లు చేశారు.ప్రతి ఆదివారం నిరాటంకంగా జరుగు ఈ ఆదివారం ప్రకృతి శిబిరంలో నమోదు చేసుకొనే ఆసక్తి గలవారు 9494126812 వాట్సప్ లో నమోదు చేసుకొనవచ్చని నిర్వాహకులు తెలిపారు.

జాతీయ షూటింగ్ పోటీల్లో ఉమా మహేష్ సత్తా.

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధవర్యంలో కేరళ లో జరుగుతున్న కుమార్ సురేంద్రసింగ్ మెమోరియల్ జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన మద్దినేని ఉమా మహేష్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పీప్సైట్ సీనియర్, జూనియర్ మరియు యూత్ విభాగంలో ఫైనల్స్ లో సత్తాచాటి ఒక బంగారు పతకం రెండు రజత పతకాలను కైవసం చేసుకున్నాడు. సీనియర్ విభాగంలో 252.9 మొదటి స్థానం, హర్యానాకు చెందిన సమర్వీర్ సింగ్ 250.8 తో రెండవ స్థానం, 230.8తో పంజాబ్ షూటర్ అర్జున్ భూట మూడవ స్థానం లో నిలిచాడు. కె. యస్. యస్. యమ్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పీప్సైట్ యూత్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పతకాలు రావటం ఇదే ప్రప్రథమం. మద్దినేని ఉమా మహేష్ పతకాలు సాధించటం పట్ల రాప్ సెక్రటరి రాజ్కుమార్, ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కె.ఎల్. యూనివర్సిటీ స్పోర్ట్స్ డీన్ హర కిషోర్ తదితరులు అభినందించారు.

25న జిల్లా స్విమ్మింగ్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: నగరంలోని సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్ లో ఈనెల 25న ఎన్టీఆర్ కృష్ణ జిల్లాల సబ్ జూనియర్ బాలికల స్విమ్మింగ్ జట్లను ఎంపిక చేయనున్నట్లు కార్యదర్శి ఐ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1 విభాగంలో 2006,2007, 2008 సంవత్సరాల్లో పుట్టిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నందుకు అర్హులన్నారు. గ్రూప్ -2 విభాగంలో 2009, 10, సంవత్సరాల్లో పుట్టిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నందుకు అర్హులన్నారు. గ్రూప్-3 విభాగంలో 2011, 12 సంవత్సరాల్లో పుట్టిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నందుకు అర్హులన్నారు. ఆసక్తిగల స్విమ్మర్లు ఈనెల 21వ తేదీ సాయంత్రం 6.30 గంటల లోపు గాంధీనగర్ లోనే సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్ లోని అసోసియేషన్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత.

విశాలాంధ్ర- కంచికచర్ల: కీసర గ్రామం వద్ద గత తెల్లవారు జామున బొలెరో వాహనంలో ప్రభుత్వ సంచులతో రవాణా అవుతున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని బొలెరో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.పెండ్యాల గ్రామం నుండి సేంధిని ఫ్యాక్టరీ కి ఈ రేషన్ బియ్యం రవాణా అవుతున్నట్లు వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన బియ్యం వ్యాపారి ఈ రవాణా చేస్తున్నట్లు సమాచారం సమాచారం. స్థానిక పోటీలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ : ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేషమైన స్పందన లభించింది. కొత్తూరు తాడేపల్లిలోని సెయింట్ బెనిడిక్ట్ హైస్కూల్, సేక్రెడ్ వార్ట్స్ అనే అశ్రమంలో ఎముకలు, కీళ్ల సమస్యలపై ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంజే నాయుడు నాలుగు దశాబ్దాలుగా బోధిస్తున్న ఆరోగ్య సూత్రాల వల్లనే 106 ఏళ్ల తాను, 98ఏళ్ల తన భార్య సంపూర్ణమ్మ ఆరోగ్యంగా ఉన్నట్లు తాడేపల్లి నివాసి నల్లమోతు నాగేశ్వరరావు చెప్పారు. ఈ శిబిరంలో 286 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంజే నాయుడు హాస్పటల్ ఫౌండేషన్ గౌరవ ఛైర్మన్ వావిలాల రజనీకాంత శర్మ పర్యవేక్షించారు. నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.

వేసవి దుక్కులతో... అన్నదాతలకు బహుళ ప్రయోజనాలు

- నేలలో తేమ శాతం పెరుగుతుంది
- తెగుళ్ళ ఉధృతి తగ్గుతుంది
- పంట దిగుబడి పెరుగుతుంది

విశాలాంధ్ర-తిరువూరు: వేసవి కాలం చివరి దశకు చేరింది. ప్రస్తుతం పంట భూములన్నీ ఖాళీగా ఉన్నాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ, నెలాఖరు వరకు వడగాడ్పులు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రైతాంగం భూసారం పెరిగేలా చర్యలు చేపట్టేందుకు ఇదే సరైన సమయమని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. వేసవి దుక్కులు, భూసార పరీక్షలు చేయించుకొని, ఖరీఫ్ పంటలు వేసేందుకు సిద్ధంగా ఉండాలని, దీనివల్ల వచ్చే పంటలలో తెగుళ్లు, కలుపు నివారణకు ఉపయోగకరంగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

నేలలో తేమ శాతం పెరుగుతుంది

వేసవిలో లోతు దుక్కులు దున్నుకోవడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఎక్కువగా ఇంకుతుంది. భూమి పొరల్లో తేమ పెరుగుతుంది. ఆ తర్వాత వేసే పంట వేరు వ్యవస్థ నేల లోపలి పొరల్లోకి చొచ్చుకెళ్తుంది. తద్వారా పైరుకు రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. వర్షాలకు ముందే భూమిని దున్నడం వల్ల తొలకరి వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది. భూమి కోతను నివారిస్తుంది. లోతు దుక్కులతో భూమి పైపొరలు కిందికి, కింది పొరలు పైకి తిరగబడి.. నేల సారవంతంగా తయారవుతుంది. భూమిలో తేమశాతం పెరిగి, భూసారం అభివృద్ధి చెందుతుంది. వేసవి దుక్కులకు ముందు పొలంలో పశువుల పెంట, కంపోస్టు ఎరువులు, చెరువులు/కుంటల్లోని మట్టిని వెదజల్లడం ద్వారా భూసారం మరింత పెరుగుతుంది. రాబోయే పంటల్లో అధిక దిగుబడులకు అవకాశం ఇస్తుంది.

చీడపీడలకు చెక్

వేసవిలో చాలావరకు భూమి ఖాళీగానే ఉంటుంది. ఈ సమయంలో గత పంటలను ఆశించిన అనేక రకాల పురుగులు వాటి నిద్రావస్థ దశలను నేల, చెత్త, చెదారం, కొయ్య కాడల్లో గడుపుతాయి. తెగుళ్లను కలుగజేసే శిలీంధ్రాలు భూమి లోపలి పొరల్లో ఆశ్రయం పొందుతాయి. వీటి శిలీంధ్ర బీజాలు భూమిలో నిల్వ ఉంటాయి. వేసవి దుక్కులతో నిద్రావస్థ దశలో ఉన్న చీడపురుగుల కోశాలు, గుడ్లు, లార్వాలు బయట పడతాయి. వాటిని పక్షులు, కొంగలు ఇతర పక్షులు తిని నాశనం చేస్తాయి. లోతుగా దున్నడం వల్ల భూమి లోపలి పొరల్లో ఉన్న శిలీంధ్ర బీజాలు మట్టితోపాటు నేలపైకి వస్తాయి. బయటి అధిక ఉష్ణోగ్రతలకు చనిపోతాయి. ఇలా వేసవి దుక్కులతో రాబోయే పంటలను ఆశించే చీడపీడలకూ చెక్ పెట్టవచ్చు.

కలుపు నివారణకూ

వేసవిలో భూములను అలాగే పదిలేయడం వల్ల కలుపు మొక్కలు విపరీతంగా పెరుగుతాయి. ఫలితంగా రాబోయే పంట సమయంలో కలుపు నివారణ అదనపు భారంగా మారుతుంది. పంట లేని సమయంలో పెరిగే కలుపు మొక్కలు భూమిలోని నీరు, పోషకాలను ప్రత్యక్షంగా గ్రహిస్తాయి. ఫలితంగా వచ్చే పంట దిగుబడి తగ్గుతుంది. అంతే కాకుండా అనేక రకాల పురుగులు, శిలీంధ్రాలకు ఆశ్రయంగా ఉండటం ద్వారా పరోక్షంగా పంట నష్టానికి కారణం అవుతాయి. వేసవి లోతు దుక్కులతో పాతుకుపోయిన కలుపు మొక్కలు, వాటి విత్తనాలను సమూలంగా నిర్మూలించవచ్చు.

భూసార పరీక్షలు

వేసవి దుక్కులతోపాటు భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఇదే సరైన సమయం. ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం వల్ల నేల నిస్సారంగా మారిపోతున్నది. ఈ క్రమంలో భూసార పరీక్షలు చేయిస్తే మట్టిలో లోటుపాట్లు, ఆమ్ల/ క్షార గుణాలు తెలుస్తాయి. తద్వారా వానకాలంలో ఏఏ పంటలు సాగుచేయాలో, ఆయా పంటలకు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో వినియోగించాలో తెలుస్తుంది. దీనివల్ల అనవసర ఎరువుల వినియోగం తగ్గడంతోపాటు సాగు ఖర్చులూ కలిసి వస్తాయి.

దుక్కులు మూడు రకాలుగా

వేసవి దుక్కులను లోతుగా, వాలుకు, అడ్డంగా దున్నుకోవాలి. వాలుకు అడ్డంగా దున్నుకోవడం వల్ల వాన నీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. భూమి కూడా ఎక్కువ తేమను గ్రహిస్తుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వేసవి దుక్కులకు ముందు పొలంలో గొర్రెలు/ పశువుల మందలు తోలడం వల్ల వాటి విసర్జక వ్యర్థాలు సేంద్రియ ఎరువుగా మారి భూమిలోకి చేరుతాయి. భూసారవృద్ధికి తోడ్పడుతాయి. గత పంటకు సంబంధించిన ఆకులు, మొదళ్లు, చెత్తాచెదారం నేల పొరల్లో కలిసిపోయి, ఎరువుగా మారుతాయి. రాబోయే పంటకు కావాల్సిన పోషక పదార్థాలు సహజ సిద్ధంగా అందిస్తాయి.

నాణ్యమైన దిగుబడులు

ప్రస్తుత పరిస్థితులలో పొలాలను చదును చేసి సేంద్రియ ఎరువులు చల్లుకోవాలి. తొలకరికి ముందే లోతు దుక్కులు దున్నుకొని, పొలాలను సాగుకు సిద్ధం చేసుకోవాలి. వర్షాధార మెట్ట వ్యవసాయంలో వాతావరణ అవరోధాలు, భూసారం, కలుపు సమస్యలు, సంప్రదాయ పద్ధతులు లాంటి అవరోధాలు దిగుబడిని దెబ్బతీస్తాయి. రైతులు ఎప్పటికప్పుడు సరికొత్త మెళకువలు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుంది.